## క్లుప్తంగా

### జెండా తీసేందుకు వెళ్లి కిందపడిన సర్పంచ్



భిక్కనూరు: రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా అను మతి లేని కట్టడాలను ప్రొక్లెయినర్‌తో తొలగిస్తున్న సమయంలో చౌరస్తాలో మెడికల్ షాపుపై ఎగురవేసిన జాతీయ జెండా కిందప డకుండా తొలగించే క్రమంలో భిక్కనూరు సర్పంచ్ తున్కి వేణు శనివా రం కిందపడి గాయాల పాలయ్యాడు. మెట్లు సరిగా లేకపో వడంతో ప్రొక్లెయినర్‌కు ఉన్న బకెట్‌పై నిల్చొని జెండాను తొలగిస్తున్న సమయంలో పట్టు తప్పి కింద పడ్డాడు. చికిత్స నిమిత్తం ఉప సర్పంచ్ బోడ నరేష, శ్రీనివాస్ వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. కింద పడ్డ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు సెల్‌ఫోన్ అపహరించుకెళ్లారని ఎస్సై ఆనంద్ గౌడ్‌కు సర్పంచ్ వేణు పిర్యాదు చేశారు.

### దారి చూపండి



లింగంపేట: మండల కేంద్రం సమీపంలోని పెద్దవాగుకు వెళ్లేందుకు దారి వదిలేయాలని లింగంపేటకు చెందిన 18 కుల సంఘాల సభ్యులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశా రు. పెద్దవాగు బ్రిడ్జి సమీపంలో గుర్రం మడు గులోకి వెళ్లేందుకు రెండు దారులు ఉండేవి. ఆ దారులగుండా వెళ్లి పండుగల సందర్భంగా గణేష్, బతుకమ్మ, దుర్గామాతాల నిమజ్జనం చేసేవాళ్లమని ప్రస్తుతం దారులకు ఇరువైపులా కబరస్థాన్, ఈద్గాలు ఉన్నాయి. రెండు దారులూ 954, 955 సర్వే నంబర్లలో ఉన్నట్లు తేలడంతో ఈద్గా విస్తీర్ణం పెంచి నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో దారి మూసేయడం తో స్థానికులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి సీఐ శ్రీనివాస్, లింగం పేట ఎస్సై శంకర్ తమ సిబ్బందితో వచ్చి సమ స్యను చట్టపరంగా పరిష్కరించుకోవాలని ఆం దోళన చేస్తున్న వారికి సూచించారు. దీంతో వారు ఆందోళన విరమించి దారి చూపాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

### ఉపాధి పనుల గుర్తింపు

గాంధారి: మండల పరిధిలోని సోమారం తం డాలో ఉపాధి పనులు కల్పించినట్లు ఎంపీడీవో సతీష్ తెలిపారు. తండాలో శనివారం గ్రామస్తు లతో సమావేశమైన ఆయన ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### కూరగాయల మార్కెట్ పనుల ప్రారంభం

భిక్కనూరు: మండలంలోని పెద్దమల్లారెడ్డిలో రూ. 20 లక్షల నాబార్డు నిధులతో కూరగా యల మార్కెట్ నిర్మాణ పనులను ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి ప్రారంభించారు. అదేవి ధంగా మరో రూ. 20 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. సర్పంచ్ లక్ష్మి రాజలింగం, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంత్‌రెడ్డి, వైస్‌చైర్మన్ హన్మంత్‌రెడ్డి, నాయ కులు నాగభూషణంగౌడ్, బ్రహ్మచారీ, బాబు, నాబార్డు డీడీఎం నగేష్ పాల్గొన్నారు.

### అఖిల భారత మహిళ సాధన శిబిరం

కామారెడ్డి అర్బన్: పుట్టపర్తి శ్రీసత్యసాయి బాబా ప్రశాంతి నిలయంలో ఆదివారం నిర్వహించనున్న అఖిల భారత మహిళ సాధన శిబిరానికి కామారెడ్డికి చెందిన సత్యసాయి భ క్తులు తరలివెళ్లారు. ప్రశాంతి నిలయం సాయి రేడియోలో పట్టణానికి చెందిన డాక్టర్ వాసవీకి వేద పఠనం చేసే అవకాశం వచ్చినందుకు సత్యసాయి భక్తులు ఆమెను అభినందించారు.

### దరఖాస్తులకు ఆహ్వానం

కామారెడ్డి అర్బన్: దేవునిపల్లి విద్యుత్ నగర్ కాలనీలోని అక్షయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ ద్వారా మహిళలకు టైలరింగ్ నేర్పించేం దుకు బోధకుల కోసం దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు డైరెక్టర్ భూపాల్ శనివారం ఒక ప్రక టనలో తెలిపారు.

### పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుండాలి

ఎల్లారెడ్డిరూరల్: పద్మశాలి కులానికి చెందిన వారు అన్ని రంగాలలో ముందుండాలని జిల్లా పద్మశాలి సంఘం నాయకులు లక్ష్మీ నర్సయ్య అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని పద్మశాలి సంఘం భవనంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. జిల్లా నా యకులు రాజయ్య, శ్రీహరి,, వెంకటస్వామి, దశరథం, పండరి, లక్ష్మీనారాయణ ఉన్నారు.

### షెడ్డు దహనం

పెద్దకడప్‌గల్: మండలంలోని విఠల్ వాడి గ్రామంలో రామారావుకు చెందిన రేకుల షెడ్డు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. మంటలు ఆర్పేందుకు ప్రయత్నిం చినా ప్రయోజనం లేదు. రూ.8వేల వరకు నష్టం జరిగిందని బాధితుడు వెల్లడించారు.

# బిల్లుల కోసం ఆందోళన

- మండల సమావేశంలో నేలపై కూర్చొని బీఆర్‌ఎస్ సర్పంచ్‌ల నిరసన
- ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీపీ హామీ



సమావేశంలో నేలపై కూర్చొని నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్‌కు చెందిన సర్పంచ్‌లు



మాట్లాడుతున్న ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు

కామారెడ్డి రూరల్: గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని అధికార పార్టీ బీఆర్ ఎస్‌కు చెందిన పలువురు సర్పంచ్‌లు ఆందోళన చేశారు. కామారెడ్డి మండల సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా బిల్లులు మంజూరు చేయకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదు ర్కొంటున్నట్లు సర్పంచ్‌లు సమావేశపు హాలులో నేలపై కూర్చుని నిరసన తెలిపారు. సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని డి మాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నుంచి వచ్చే 14వ ఫైనాన్స్, ఎస్ఎఫ్‌సీ నిధులు పం చాయతీ ఖాతాల్లో జమ అవుతున్నా వాటిని పం చాయతీ అవసరాలకు ఇవ్వకుండా అధికారులు విద్యుత్ బిల్లులు, ట్రాక్టర్ కిస్తీలు అంటూ నిధులు మళ్లిస్తున్నారని ఆరోపించారు. నిధులు ఇతర పను లకు మళ్లిస్తుండటంతో పంచాయతీల్లో పనిచేసే సిబ్బందికి జీతాలు చెల్లించే పరిస్థితి లేకుండా పో తోందని, ఆఖరుకు పారిశుద్ధ్య పనులు చేయడానికీ కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సకా లంలో సిబ్బందికి జీతాలు చెల్లించకపోవడంతో వా రు పనులకు రావడం లేదన్నారు. దీంతో పారిశుద్ధ్య పనులు నిర్వహించక పోవడంతో ప్రజలు తమను నిలదీస్తున్నారని పేర్కొన్నారు. ఒక్కరు తప్ప మండ లంలోని అందరు సర్పంచు లు అధికార పార్టీ చెం దిన వారే కావడం, వారే స్వయంగా తమ ఇబ్బందు లను సభలో నేలపై కూర్చుని నిరసన తెలుపు తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసు కోవాలని పేర్కొన్నారు. ఎంపీపీ ఆంజనేయులు మాట్లాడుతూ సమస్య పరిష్కారాని కృషి చేస్తామని సర్పంచ్‌లకు హామీ ఇచ్చారు. సమస్యను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. దీంతో సర్పంచులు శాంతిం చారు. ప్రభుత్వం ఇంటింటికీ సరిపడా తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన మిషన్ భగీరథ పథకం పలు గ్రామాల్లో విఫలమైందని, దీనికి అధికారల నిర్లక్ష్యమే కారణమని సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాబ్దిపూర్ లెఫ్టతండా, గూ డెం, తిమ్మక్‌పల్లి గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకువ చ్చారు. రాంపూర్ తండా దగ్గర పైప్‌లైన్ లీకేజీ కార ణంగా ఇబ్బందులు తలెత్తుతోందని ఏఈ శ్రీనివాస్ పేర్కొన్నారు. రాఘవపూర్ పాఠశాలకు టీచర్ సరి గా విధులకు హాజరు కావడం లేదని సర్పంచ్ సాగ ర్‌గౌడ్ ప్రశ్నించగా అనారోగ్య కారణాల వల్ల విధు లకు హాజరుకావడం లేదని ఎంఈవో సమాధానం ఇచ్చారు. ఐదు మండలాలకు ఇంచార్జిగా ఉంటూ మీరు కూడా విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని ఎంఈవోను ప్రశ్నించారు. అనంతరం ఎంపీ డీవో శంకర్‌నాయక్ మాట్లాడుతూ సభ్యులు సమా వేశంలో చర్చించిన సమస్యలను పరిష్కరించేం దుకు కృషి చేస్తామనాన్రు. సమావేశంలో వైస్ ఎం పీపీ ఉరుదొండ నరేష్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఇళ్ల కోసం దరఖాస్తుల స్వీకరణ



మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీను నాయక్

ఎల్లారెడ్డిరూరల్: మున్సిపల్ పరిధిలోని సోమార్ పేట్ బైపాస్ వద్ద నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులైన వారికి కేటాయించేందుకు సోమవారం నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు దరఖాస్తులు స్వీక రించనున్నట్లు ఆర్డీవో శ్రీను నాయక్ వెల్లడించారు. శనివారం ఆయన ఆర్డీవో కార్యాలయంలో మున్సి పల్ పాలకవర్గం సభ్యులతో సమావేశం నిర్వహిం చారు. ఒకటో వార్డుకు చెందిన వారు ఎర్రమన్ను కుచ్చ కాలనీలోని అంగన్‌వాడి కేంద్రంలో, రెండో వార్డులోని వారు మున్సిపల్ కార్యాలయంలో, మూడవ వార్డుకు చెందిన వారు తహసీల్దార్ కార్యా లయంలో, నాల్గవ వార్డు వారు దేవునిపల్లి అంగన్ వాడి కేంద్రంలో, ఐదవ వార్డుకు చెందిన వారు గం డిమాసానిపేట పాత పంచాయతీ భవనంలో, ఆర వ వార్డుకు చెందిన వారు ఇందిరానగర్ కాలనీలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఏడవ వార్డులో ఉన్న వారు ముది రాజ్ సంఘం భవనంలో, 8వ వార్డుకు చెందిన వారు బిందర్ కిరాణ వర్తక సంఘం అంగన్‌వాడి కేంద్రంలో, 9వ వార్డులో ఉన్న వారు వైశ్యభవన్‌లో, 10వ వార్డుకు చెందిన వారు రిక్షా కాలనీలోని అం గన్‌వాడి కేంద్రం, 11వ వార్డులో ఉన్నవారు లిం గారెడ్డిపేట మహిళా మండలి, 12వ వార్డుకు చెం దిన వారు అయ్యప్ప ఆలయంలో సిబ్బంది దరఖా స్తులు స్వీకరిస్తారని ఆర్డీవో తెలిపారు. దరఖాస్తుకు ఆధార్, రేషన్ కార్డుతో పాటు ఓటరు గుర్తింపు కార్డు ప్రతులను జత చేయాలని సూచించారు. కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మెన్ కుడుముల సత్యనారా యణ, కౌన్సిలర్లు సాయిలు, రాము, నీలకంఠం, పద్మ శ్రీకాంత్, భూదేవి, విజయలక్ష్మి, మహేశ్వరి, బాలమణి, తహసీల్దార్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరా.. కన్పించని పోలీస్



మాట్లాడుతున్న కామారెడ్డి డీఎస్పీ సురేషు

భిక్కనూరు: శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమె రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, సీసీ కెమెరా కన్పించని పోలీస్ అని కామారెడ్డి డీఎస్పీ సురేషు అన్నారు. శనివారం రాత్రి మండలంలోని లక్ష్మీదేవునిపల్లిలో కార్డన్ సెర్చ్‌లో భాగంగా పోలీ సులు ఇంటింటా సోదాలు నిర్వహించారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ రోజు రోజుకు కొత్త పద్ధతుల్లో సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని వాటి పట్ల జాగ్ర త్తగా ఉండాలని సూచించారు. ఏటీఎం పిన్, ఓటీపీ ఎవరికీ చెప్పొద్దన్నారు. పేకాట ఆడితే సమాచారం ఇవ్వాలని కోరారు. భిక్కనూరు సీఐ తిరుపయ్య, భిక్కనూరు, దోమకొండ, బీబీపేట, రామారెడ్డి ఎస్సైలు ఆనంద్‌గౌడ్, సుధాకర్, సాయికుమార్, అనిల్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన ఎన్‌క్యూఏఎస్ బృందం

బాన్సువాడ రూరల్: మండలంలోని హన్మాజీపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జాతీయ నాణ్యతా హామీ ప్రమాణం (ఎన్‌క్యూఏఎస్) తనిఖీ బృంద సభ్యులు డాక్టర్ ఆమీర్‌సింగ్ తనిఖీ చేశారు. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ విజయ మహాలక్ష్మితో కలిసి ఆయన ఆస్పత్రి పరిసరాలు, ల్యాబ్, వ్యాక్సిన్ గదులు, మందులకు సంబంధించిన స్టాక్ రిజిష్టర్ల లను పరిశీలించారు. టీబీ, గర్భిణులు, చిన్నపిల్ల లకు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. హెచ్‌ఈవో సాయిలు, ఫార్మసిస్టు రమేష్ తదిత రులు ఆయన వెంట ఉన్నారు.



ఆస్పత్రిలో తనిఖీ చేస్తున్న అధికారులు

## చికిత్స కోసం ఆదుకున్నా దక్కని ప్రాణం



రమేష్(ఫైల్)

కామారెడ్డి టౌన్: గుండె పో టు వచ్చి హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవునిపల్లి గ్రామానికి చెందిన రమేష్ అనే యువకుడు శనివారం మృతి చెందాడు. 21న ఆయ నకు గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ సరైన వైద్యం అందకపోవడంతో ఓ కార్పొరేట్ ఆసుప త్రిలో చేర్పించారు. ఆపరేషన్ కోసం రూ. 8 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించడంతో ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్న బాధిత కుటుం బానికి సంబంధించిన కథనం సాక్షి దినపత్రికలో ప్రచురితం కావడంతో పలువురు దాతలు ముందు కొచ్చి చికిత్స కోసం ఆర్థిక సహాయం చేసినా ప్రయో జనం లేకుండా పోయింది. మృతుడికి భార్య, ఇద్ద రు కుమార్తెలు ఉన్నారు. మృతుడు జిల్లా కేంద్రం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కొన్నేళ్లుగా కాంపౌండ ర్‌గా పని చేస్తున్నాడు. డీసీఎస్‌హెచ్ డాక్టర్ విజయ లక్ష్మి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 50 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

**గుర్తు తెలియని మృతదేహం లభ్యం**

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండలం తక్కడప ల్లి గ్రామ శివారులో బ్రిడ్జి వద్ద శనివారం 45 ఏళ్ల వయస్సున్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై మురళి తెలిపారు.

**మతిస్థిమితం లేని వ్యక్తి మృతి**

పిట్లం: హైదరాబాద్‌లోని స్వచ్ఛంద సేవా సంస్థకు చెందిన హోంలో ఉన్న మతిస్థిమితం లేని పిట్లంకు చెందిన ఈశ్వర్ శనివారం మృతి చెందినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. పిట్లంలోఆయన్ను 2015 లో గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తీవ్రం గా గాయపడి నడవలేని స్థితికి చేరుకోవడంతో అప్పటి ఎంపీపీ రజనీకాంత్‌రెడ్డి ఆయన్ను హైదరా బాద్‌లోని స్వచ్ఛంద సంస్థలో చేర్పించారు. ఈశ్వర్ మృతి చెందడం చాలా బాధాకరం అని రజనీకాం త్ రెడ్డి పేర్కొన్నారు.

## శాస్త్రీయ నైపుణ్యత కలిగి ఉండాలి



విద్యార్థులతో డీఈవో, ఉపాధ్యాయులు

కామారెడ్డి టౌన్: విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యత కలిగి ఉండాలని డీఈవో ఎస్ రాజు అన్నారు. తెలం గాణ బయో సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బయోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ శనివారం స్థానిక దేవునిపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహిం చారు. మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో విజయం సాధించిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో పరీక్షను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో మాట్లాడుతూ మూఢనమ్మకా లను తొలగించే విధంగా సైన్స్ మార్గనిర్దేశకత్వం సూచిస్తుందన్నారు. హెచ్ఎం గంగా కిషన్, ఏసీజీఈ నీలం లింగం,డీఎస్‌వో సిద్ధిరాంరెడ్డి పాల్గొన్నారు.

**పిల్లలపై తల్లి దండ్రులు శ్రద్ధ చూపాలి**

భిక్కనూరు: పిల్లల చదువుపట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాధికారి రాజు అన్నారు. శని వారం మండలంలోని జంగంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో డీఈవో పాల్గొన్నారు. పాఠశాల హెచ్ ఎం లింబాద్రి, విద్యా కమిటీ చైర్మన్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి**

బీబీపేట: ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకునేలా లక్ష్యంగా నిర్ణయించుకోవాలని ఇంట ర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం అన్నారు. శనివారం స్థానిక కస్తూర్బా గాంధి పాఠశాలలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీ క్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపల్ మంగ ఉన్నారు.

**టాలెంట్ టెస్టులో ప్రతిభ**

ఎల్లారెడ్డి: మోడల్ స్కూల్ విద్యార్థిని చిదుర శ్రీసహస్ర జిల్లా స్థాయిలో నిర్వహించిన బయో సైన్స్ టాలెంట్ టెస్టులో మూడవ బహుమతిని సాధించారని ప్రిన్సిపల్ సాయిబాబా తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజు విద్యార్థినికి జ్ఞాపి కను అందజేశారు. సహస్రను ఉపాధ్యాయులు శశి శంకర్, నాగరాజు, శ్రీనివాస్, అంజిలప్ప, గంగా ప్రసాద్, జనార్దన్, లక్ష్మీనర్సయ్య, స్రవంతి, శక్తి రాజ్, భాగ్యలక్ష్మి, శివాజీ, అజయ్ తదితరులు అభి నందించారు.

## హామీలను తుంగలో తొక్కిన సీఎం



మాట్లాతున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణ తార



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి

పెద్దకొడప్‌గల్: ఎన్నికల్లో ఇచ్చిన హమీలను అమ లు చేయకుండా సీఎం కేసీఆర్ తుంగలో తొక్కారని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణ తార ఆరోపిం చారు. శనివారం మండలంలోని జగనాథ్‌పల్లి, పో చారం తండా,శి వాపూర్, చావుని తండా, అంజని, పెద్దకొడప్‌గల్, కాటేపల్లి, బేగంపూర్, కాస్లాబాద్, వడ్లం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజా గోస, బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దళితు లకు మూడెకరాల భూమి, బీడీ కార్మికులకు పెన్ష న్లు, నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పిన సీఎం అమ లు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పెండ్యల హన్మండ్లు, అంజని గ్రామ అధ్యక్షుడు రమాగౌడ్ పాల్గొన్నారు.

**బీజేపీకి అధికారం ఖాయం**

లింగంపేట/ఎల్లారెడ్డి: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రం లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. శని వారం మండలంలోని ఎక్కపల్లిలో ఏర్పాటు చేసిన ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాల్లోనూ కేంద్రం వాటా ఉందన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో ఏర్పా టు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించ కుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు దత్తురాం, ఎల్లమయ్య, లక్ష్మారెడ్డి, శ్రీ కాంత్‌రెడ్డి, మల్లేశం, మురళి, దేవేందర్, బాలకిషన్, ప్రశాంత్‌గౌడ్, సామెల్, సాయిలు పాల్గొన్నారు.

రాజంపేట: మండల కేంద్రంలో శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు గంగారెడ్డి అధ్వర్యంలో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం ఏర్పాటు చేశారు. సమా వేశంలో బూత్ కమిటీ అధ్యక్షులను ఎన్నుకున్నారు.

### బీజేపీ X బీఆర్‌ఎస్ నాయకులు

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండలంలోని దామరంచ గ్రామంలో శనివారం బీజేపీ, బీఆర్ ఎస్ నాయకుల ఒకరి నొకరు తోచుకొని ఘర్షణకు దిగారు. ప్రజా గోస బీజేపీ భరోసా కార్యాక్రమ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన సభా ప్రాంగ ణాన్ని బీఆర్ఎస్ నాయకులు తొలగించారు. పోలీసులు జోక్యంతో గొడవ సద్దుమనిగింది.

నస్రుల్లాబాద్: మండలంలోని బొమ్మన్‌దేవ్‌పల్లిలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన ప్రజా గోస బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని బీఆర్ ఎస్ నాయకులు అడ్డుకున్నారు. స్పీకర్ పోచారం కుటుంబ సభ్యులపై అసత్య ప్రచారం కోసం సమావేశం ఏర్పాటు చేశారని అందుకు సభ నిర్వ హించేందుకు వీల్లేదని ఫ్లెక్సీలను ధ్వంసం చేసి కుర్చీలను చిందరవందరగా విసిరేసారు.



దామరంచలో టెంట్ తొలగిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు



బొమ్మన్‌దేవ్‌పల్లిలో..

## మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతల స్వీకరణ

మద్నూర్: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొడిచిరకు చెందిన సంగ మేశ్వర్, వైస్ చైర్మన్‌గా శివాజీతో పాటు 16 మంది డైరెక్టర్లు శనివారం బాధ్యతలు చేపట్టారు. అనం తరం వారికి పలువురు ప్రజా ప్రతినిధులు, బీఆ ర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

**భగ్గుమన్న అసమ్మతి నేతలు..**

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సంగమేశ్వర్‌కు అవకాశం కల్పించడంతో అసమ్మతి నేతలు మద్నూర్‌లోని దుకాణ సముదాయాలను బంద్ చేయించారు. ఆయన నియామకంతో మద్నూర్ అభివృద్ధి కుంటు పడుతుందని వారు ఆరోపించారు.

## విరిగిన విద్యుత్ స్తంభం



నిజాంసాగర్: మండ లంలోని అచ్చంపేట గ్రామ శివారులో విద్యుత్ స్తంభం విరిగి పడటంతో విద్యుత్తు సరఫరాలో అంత రాయం ఏర్పడింది. చెట్టు కొమ్మలు 11 కేవీ విద్యుత్ స్తంభంపై పడటం తో నిజాంసాగర్, గోర్గల్, మాగి, అచ్చంపేట గ్రామాల్లో శనివారం రాత్రి వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. సిబ్బంది శ్రమించి విద్యుత్‌ను పున రుద్ధరించారు.

## ఆధ్యాత్మికం..

■ ఘనంగా గంగబోనం



దోమకొండ: మండల కేంద్రంలో మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా శనివారం గంగబోనం ఘనంగా నిర్వహించారు. కా ర్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మల్లేషం , సుధాకర్, ఎల్లయ్య యాదవ్, నర్సింలు, దేవరాజ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

■ సోమనాథ్ ఆలయానికి పాదయాత్ర

గాంధారి: గుడిమెట్ మహాదేవుని గుట్టపై ఉండే మహాదేవ మహారాజ్ బిచ్కుంద నుంచి కొలను పా క సోమనాథ్ ఆలయం వరకు చేపట్టిన పాదయాత్ర గాంధారికి చేరుకుంది. వారికి ఎమ్మెల్యే సురేందర్, జెడ్పీటీసీ శంకర్ నాయక్, మాజీ జడ్పీటీసీ తానాజీ రావు, సర్పంచ్ సంజీవు స్వాగతించారు.

■ దేవుడి నామస్మరణతో దేహం శుద్ధి

నిజాంసాగర్: దేవుడి అనుగ్రహంతోనే దైవ కా ర్యము సాధ్యమవుతుందని, దైవ నామస్మరణ చేస్తే దేహం శుద్ధిగా ఉంటుందని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి అన్నారు. శని వారం మండలంలోని నర్వ గ్రామ హనుమాన్ ఆలయం వద్ద స్వామీకి భక్తులు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మురళిసేట్, సుదర్శన్ రావ్‌దేశ్‌ముఖ్, అం జాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



■ ఘనంగా మెహెర్‌బాబా జయంతి

కామారెడ్డి అర్బన్: అవతార్ మెహెర్‌బాబా 129వ జయంతి ఉత్సవాలను శనివారం అయ్యప్పన గర్‌లోని మెహెర్‌బాబా సెంటర్‌లో భక్తులు ఘనం గా నిర్వహించారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్, ప్యాకెట్లు పంపిణీ చేశారు.

■ వేణుగోపాల స్వామి కల్యాణం

నాగిరెడ్డిపేట: మండల కేంద్రం గోపాల్‌పేట ఆల యంలో వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భం గా భక్తులు స్వామి వారి ఉత్సవ విగ్రహంతో పల్లకి సేవ నిర్వహించారు. తొగిట పీఠాధిపతి మాధ వానంద సరస్వతి స్వామి కల్యాణోత్సవానికి హాజరై భక్తులకు ప్రవచనాలను బోధించారు.

నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రమైన జుక్క ల్‌లో సేవాలాల్ జయంతి సందర్భంగా నిర్వహిం చిన యజ్ఞంలో జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే పాల్గొన్నారు. త్వరలోనే గిరిజన బంధు పథకాన్ని అమలు చేయనున్నట్లు సీఎం కేసీఆర్ చెప్పినట్లు ఆయన వెల్లడించారు. ఐదు మండలాల గిరిజ నులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

**పేదలకు ఇళ్లు కేటాయించాలి**

కామారెడ్డి టౌన్: పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయిం చాలని డిమాండ్ చేస్తూ బీఎల్ఎఫ్, బీఎల్‌టీయూ ఆధ్వర్యం లో మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్షలు శనివారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి.

**అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు**

మద్నూర్: ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని ఉపాధి హామి పీడీ సాయన్న పేర్కొన్నారు.

**శుభ్రత పాటించాలి**

నిజాంసాగర్: మండలంలోని మహమ్మద్‌నగర్, కొమలంచ, గాలీపూర్, సింగితం, అచ్చంపేట, మల్లూర్, నిజాంసాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు శానిటరీ, నాప్కిన్స్ ఉపయోగంపై అవగాహన కల్పించారు.

**ఆయుష్మాన్ భారత్ సర్వే**

లింగంపేట: మండలంలోని లింగంపల్లి(ఖుర్దు) గ్రామంలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి నట్లు ఆరోగ్య మిత్ర అనిల్ తెలిపారు. ఈకేవైసీతో రూ. 5 లక్షల వరకు ఎక్కడైనా చికిత్స చేయించుకోవచ్చన్నారు.

**సైబర్ నేరాలపై అవగాహన**

నస్రుల్లాబాద్: మండల కేంద్రంలో గల బస్టాండ్‌లో ఏఎస్సై అబీద్ బేగ్ ప్రజలకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పిం చారు. సమాచారం ఇతరులకు ఇవ్వొదని సూచించారు.

**మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు**

బీబీపేట: మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కామారెడ్డి డీఎస్పీ సురేష్ అన్నారు. శని వారం మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌ను సందర్శించిన ఆయన పలు రికార్డులను పరిశీలించారు.

**వార్డెన్‌కు మెమో జారీ**

పిట్లం: మండల కేంద్రమైన పిట్లం ఎస్సీ బాలుర ప్రత్యేక గృ హాన్ని శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి జిల్లా అధికారి వెంకటేష్ తనిఖీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించారని ఇం చార్జి వార్డెన్ రాజేందర్, సిబ్బందికి మెమో జారీ చేశారు.

**స్టడీ మెటీరియల్ పంపిణీ**

బాన్సువాడ రూరల్: మండలంలోని కోనాపూర్ జెడ్పీ హైస్కూల్లో శనివారం పదో తరగతి విద్యార్థులకు సర్పంచ్ వెంకటరమణరావు, ఎంపీటీసీ సభ్యులు హన్మాండ్లు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.

**వీధికుక్కల నుంచి కాపాడండి**

ఎల్లారెడ్డి: పట్టణ ప్రజలను వీధి కుక్కలు, కోతుల బెడద నుం చి కాపాడాలని మున్సిపల్ కౌన్సిలర్లు ఆర్డీవో శ్రీను నాయ క్‌కు శనివారం కౌన్సిలర్లు వినతిపత్రం అందజేశారు.

**పాఠశాలకు పంపాలి**

బాన్సువాడ రూరల్: తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని బోర్లం ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంచందర్ కోరారు.

**జెడ్పీ నిధులతో లైట్లు**

నిజాంసాగర్: మండలంలోని గోర్గల్ శివారులో ఉన్న బేడీల మైసమ్మ ఆలయం వద్ద జెడ్పీ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించినట్లు బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి తెలిపారు.

**మాదిగ పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా నియామకం**

భిక్కనూరు: తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి జిల్లా అధ్య క్షుడిగా భిక్కనూరుకు చెందిన పొట్టిగిని లక్ష్మణ్ మాదిగను నియమించారు.